RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



హైదరాబాద్ | 03 జూన్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:3

# స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన మన్మోహన్ సింగ్ సోనియా గాంధీ : రేవంత్ రెడ్డి



స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల ఉద్యమ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల చరిత్రను స్మరిస్తూ, తెలంగాణను అభివృద్ధి చేసుకుని ప్రపంచానికే గేట్‌వేగా నిలబెట్టాలన్న స్వప్నం కోసం మనమంతా పునరంకితమవుదామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం #TelanganFormationDay సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భద్రతా దళాల కవాతు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రిరాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

తెలంగాణ అమరవీరుల త్యాగాలు, వారు ప్రదర్శించిన తెగువను స్మరించుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తూ తెలంగాణ సమ్మిళిత, సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం తీసుకున్న సంకల్పం, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో ప్రజల అండదండలు, సహకారం ఉండాలని కోరారు.

డిసెంబర్ 7, 2023 న బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి ప్రతిక్షణం తెలంగాణ హితమే పరమార్థంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, పేదరికం నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని అందుకు స్ఫూర్తిగా "పుట్టుక నీది.. చావు నీది, బతుకంతా దేశానిది" అన్న ప్రజా కవి కాళోజీ గారి మాటలను ఉటంకించారు.

స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన ఆనాటి ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ గారికి, ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికి ధన్యవాదాలు తెలిపారు.

దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నామని, రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధన కోసం గడిచిన రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావించారు.

తెలంగాణ రైజింగ్ -2047 దార్శనికత, రాష్ట్రం మొత్తానికి ఒకే మాస్టర్ ప్లాన్ రూపొందించడం దేశంలో ఎక్కడా లేదని, తెలంగాణను క్యూర్ (CURE), ప్యూర్ (PURE), రేర్ (RARE) గా రాష్ట్రాన్ని వర్గీకరించి మూడంచెల అభివృద్ధి వ్యూహాన్ని అనుసరిస్తున్నామని ఆ ప్రణాళికను వివరించారు.

"ప్రణాళిక లేని ప్రయాణం గమ్యం చేరదు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన దశ - దిశ ఏమిటన్న స్పష్టత లేదు. నలుగురు వ్యక్తుల ఆలోచనలే రాష్ట్ర భవిష్యత్ అన్నట్టుగా నాటి పరిస్థితి ఉండింది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేధావుల మధనంతో తెలంగాణకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం.

తెలంగాణకు అత్యంత కీలక ఆధారమైన వ్యవసాయం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, అనుబంధ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది.

తెలంగాణ రైతులు కార్యసాధకులు కావాలంటే అప్పులేని పరిస్థితి ఉండాలన్న ఒకేసారి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయడమే కాకుండా గడిచిన రెండున్నరేళ్లలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి రూ. 1 లక్షా 56 వేల 496 కోట్లు ఖర్చు చేశాంమని చెప్పారు. దళారుల బారిన పడి మోసపోకూడదని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తూ, ఎంత భారమైనా సరే, చివరి గింజ వరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తామని చెప్పారు.

తెలంగాణ నీటి కోసం దశాబ్దాలు గోస పడింది. పదేళ్ల గత పాలనలో సైతం పరిస్థితులు మారలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాలు తేల్చి, ప్రాజెక్టులు పూర్తి చేసే విషయంలో ప్రజాప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది. ఈ విషయంలో రాజీ లేకుండా, లౌక్యంతో, రాజకీయ విజ్ఞతతో పని చేస్తాం. తెలంగాణకు వర ప్రదాయని ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నాం.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ఫలితంగా మహిళా సంఘాలు ఇప్పుడు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలుగా తయారవుతున్నాయి.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారు. ఇది నాకు ఎంతో సంతృప్తినిచ్చిన పథకం.

మహాలక్ష్మి పథకంలో రాష్ట్రంలోని 42.90 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నాం. గృహజ్యోతి కింద 53.09 లక్షల పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.

యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. లీగల్ సమస్యలు, లిటిగేషన్లకు ఆస్కారం లేకుండా కొలువుల భర్తీ చేశాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సంస్కరణలు చేపట్టి రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేసి యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాం. నోటిఫికేషన్‌ల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది. విద్య ఒక్కటే పేదరికాన్ని రూపుమాపగలదని విశ్వసిస్తున్నాను. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు నుంచి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల వరకు ప్రతి ప్రయత్నంలో విద్యా వ్యవస్థ బలోపేతం, విద్యార్థులకు నైపుణ్యం, పాఠశాలల్లో అత్యున్నత మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం.

ఇప్పటికే రాష్ట్రంలోని 1362 ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు అందుబాటులోకి తెచ్చాం. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ-ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తాం. ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరిస్తున్నాం.

ఇది నా ఇల్లు అని పేదవాడు ధైర్యంగా, ఆత్మగౌరవంగా బతికే పరిస్థితి తెస్తున్నాం. అందుకే మొదటి ఏడాదే రూ.22 వేల 500 కోట్లు కేటాయించి, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ పథకం ప్రారంభించుకున్నాం. కేవలం 13 నెలల కాలంలోనే రాష్ట్రంలో లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయింది. సెప్టెంబర్ 17వ తేదీ ప్రజాపాలన దినోత్సవం నాటికి మిగతా రెండు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం.

పేదవాడికి సొంతిల్లు ఆత్మగౌరవం ఐతే, రేషన్ కార్డు ఆహార భద్రత. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల 12 వేల కొత్త కార్డులను జారీ చేశాం. ప్రస్తుత రేషన్ కార్డుల్లో 19 లక్షల 44 వేల కొత్త సభ్యుల పేర్లను చేర్చాం. తద్వారా రాష్ట్రంలో 3 కోట్ల 38 వేల మంది ఈరోజు సన్న బియ్యం భోజనం చేయగలుగే పరిస్థితి కల్పించాం. రాష్ట్రంలో పనిచేస్తున్న దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్ల ఉద్యోగాలకు, జీవితాలకు ఇన్నాళ్ళూ భద్రత లేదు. వారి ఉద్యోగ భద్రత కోసం ఒక చట్టం చేశాం. ఇందులో రాహుల్ గాంధీ గారి చొరవకు నేను అభినందనలు తెలుపుతున్నాను.

అమరవీరులు, పోరాటయోధులే తెలంగాణ రాష్ట్రం. వారి త్యాగాలకు విలువలేని రాష్ట్రం జీవం లేని శరీరం లాంటిదని నేను భావిస్తాను. అందుకే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో ఇటీవలే శ్రీ కె.కేశవరావు, శ్రీ కోదండరాం గారి నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీని నియమించాం. కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ పోరాట యోధులందరినీ సముచిత రీతిన సత్కరించి, వారిపట్ల మా చిత్తశుద్ధిని చాటుకుంటాం.

పదేళ్లుగా నిలిచిపోయిన సినిమా అవార్డులను తిరిగి ప్రారంభించుకున్నాం. మన సంస్కృతికి, మన అస్తిత్వానికి చిహ్నమైన ప్రజా గాయకుడు గద్దరన్న పేరుతో ఈ అవార్డులను ఇవ్వడం ద్వారా తెలంగాణ చరిత్రను, సంస్కృతిని సుసంపన్నం చేసే ప్రయత్నం చేస్తున్నాం.

# సమగ్ర, సమ్మిళిత అభివృద్ధికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది

**- 'జై తెలంగాణ' నినాదం కాదు... ఆత్మగౌరవ ఉద్యమం**

**-అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ స్వరాష్ట్రం**

**-లోక్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా**

**-తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిన కళాకారుల పరేడ్**





హైదరాబాద్, జూన్ 2, 2026:సమగ్ర, సమ్మిళిత అభివృద్ధికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందనీ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు."జై తెలంగాణ" అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవం, ఐక్యత, స్వీయ గుర్తింపు కోసం సాగిన ఉద్యమానికి ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ అన్నారు. ఆ స్ఫూర్తి నేటికీ తెలంగాణ ప్రజల హృదయాల్లో సజీవంగా ఉందని చెప్పారు."ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" కార్యక్రమంలో భాగంగా సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో లోక్ భవన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, వారి సతీమణి శ్రీమతి జానకి శుక్లా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా వేడుకలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.అమరుల త్యాగాలు, ధైర్యసాహసాలు, ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు

దక్కన్ పీఠభూమిపై ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం తన సుసంపన్నమైన నాగరిక వారసత్వాన్ని కాపాడుకుంటూనే ఆధునిక అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి, సామాజిక న్యాయం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి తెలంగాణ నేడు ప్రతీకగా నిలిచిందన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గవర్నర్ చెప్పారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా కృషి కొనసాగాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్ నగరం సంప్రదాయం, ఆధునికతల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. భిన్న ప్రాంతాలు, భాషలు, మతాలకు చెందిన ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న హైదరాబాద్ భారతదేశ వైవిధ్యానికి అద్దం పడుతోందన్నారు.

"వసుధైవ కుటుంబకం" అనే భారతీయ తాత్విక భావన తెలంగాణలో ఆచరణ రూపం దాల్చిందని గవర్నర్ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సంబరాలు భిన్న సంస్కృతులు, సంప్రదాయాల మధ్య సౌహార్దాన్ని, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రజల ఆకాంక్షలు, చారిత్రక వారసత్వం స్ఫూర్తితో తెలంగాణ మరింత ముందుకు సాగుతూ సమతుల్య, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అవతరిస్తుందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సందేశాలు పంపిన వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ఇతర ప్రముఖులకు గవర్నర్ కృతజ్ఞతలు తెలిపారు. "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" లక్ష్య సాధనలో తెలంగాణ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, అలాగే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణను తమ నివాసంగా మార్చుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన వారందరికీ గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నేషనల్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ దక్షిణ రీజియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి.

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిన కళాకారుల పరేడ్

రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకొని లోక్ భవన్ కమ్యూనిటీ హాలులో డిప్యూటీ కార్యదర్శి శ్రీమతి పల్లవి పర్యవేక్షణ లో ఒగ్గు డోలు, బోనాలు, గుస్సాడి , కోలాటం, డప్పు, బంజారా కళాకారులు నిర్వహించిన పరేడ్ తెలంగాణ ఘన సాంస్కృతిక వైభవాన్ని చాటింది.

ఈ పరేడ్ ను రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల ఆధ్యాంతం ఆసక్తిగా తిలకించారు.

కళాబృందాల వద్దకు గవర్నర్ దంపతులు ఆ కళా విశిష్టత,ప్రాముఖ్యతను కళాకారులను అడిగి తెలుసుకున్నారు.

లోక్ భవన్ జూా లకు గవర్నర్ అభినందన

లోక్ భవన్ లో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లుగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కు మహోన్నత సేవా పతకం, మట్టయ్యకు సేవా పతకం ను వారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నేపథ్యంలో గవర్నర్ వారికి ప్రత్యేక మెమెంటో అందించి అభినందించారు.

కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశికిరణ్ చారి,
సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీ బాబు,
హడ్కో రీజినల్ చీఫ్
మేజర్ జనరల్ శ్రీ సుభాస్ రెడ్డి ,
మాజీ +ూజ శ్రీ ఎన్ శ్రీనివాస్
ఎయిర్ చీఫ్ మార్షల్, మాజీ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ శ్రీ వీఆర్ చౌదరి PVSM, AVSM, VSM
లెఫ్టినెంట్ జనరల్ సురేంద్రనాథ్ , భారత ప్రభుత్వమింట్ చీఫ్ జెనరల్ మేనేజర్ డా. రమాకాంత్ దీక్షిత్,DIG, CISF
శివ కుమార్ మొహంకా తదితరులు పాల్గొన్నారు

ప్రజాబలం

03 జూన్ 2026 బుధవారం

# భారీగా తగ్గిన బంగారం కొనుగోళ్లు...

ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులోనే బంగారం కొనుగోళ్లకు సంబంధించింది ఒకటి ఉంది. భారతీయులు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని..పెళ్లిళ్లు, శుభకార్యాలు ఉన్నా కొనబోమని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అయితే ఈ క్రమంలోనే పసిడి కొనుగోలుదారులు ట్రెండ్ మార్చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక్క నిర్ణయం దేశంలో పసిడి అమ్మకాలను భారీగా తగ్గించేసింది. దిగుమతి సుంకాన్ని భారీగా పెంచడంతో విక్రయాలు పడిపోయాయి. ఇరాన్ ఉద్రిక్తతలతో పెరిగిన ఇంధన, ఆహార ధరలు తోడవడంతో జనం అసలు షాపుల వైపు వెళ్లడమే మానేశారు. కేవలం రెండు వారాల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా పసిడి డిమాండ్ ఊహించని విధంగా 70 శాతం మేర పడిపోయింది.బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం 6 శాతం నుంచి ఏకంగా 15 శాతానికి పెంచింది. దీనికి జీఎస్టీ కూడా చేరడంతో పసిడిపై పడే మొత్తం పన్ను భారం 9.18 శాతం నుంచి 18.45 శాతానికి చేరింది. రూపాయి విలువ పతనం కావడం, క్రూడాయిల్ ధరలు పెరగడంతో విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.పన్నుల పెంపు దెబ్బకు దేశవ్యాప్తంగా పసిడి కొనుగోళ్లు భారీగా పడిపోయాయని 'ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్' వెల్లడించింది. గతేడాది మే నెల చివరి రెండు వారాల్లో 25 టన్నులుగా ఉన్న బంగారం డిమాండ్ ఈసారి కేవలం 7.5 టన్నులకే పరిమితమైంది. దేశీయ బంగారం వ్యాపారంలో 65 శాతం వాటా ఉన్న అసంఘటిత రంగం ఈ నిర్ణయంతో తీవ్రంగా ప్రభావితమైంది.ఈ ఏడాది బంగారానికి దూరంగా ఉండాలంటూ ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు చేసిన విజ్ఞప్తి కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనితో పాటు పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు పెరగడంతో మధ్యతరగతి కుటుంబాలు పసిడి కొనుగోళ్లను వాయిదా వేసుకుంటున్నాయి. ప్రస్తుతం ముంబై స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.1.57 లక్షలు పలుకుతుండటం గమనార్హం.బంగారం ధరలు ఆకాశాన్ని తాకడంతో కొనుగోలుదారులు తమ బడ్జెట్‌కు తగ్గట్టుగా తక్కువ క్యారెట్ ఉన్న లైట్‌వెయిట్ నగల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకొని చేతిలో డబ్బుల కోసం తమ పాత నగలను అమ్మి క్యాష్ చేసుకునేందుకు జనం జువెలరీ షాపుల వద్ద క్యూ కడుతున్నారు.భారతీయులకు బంగారం అంటే విపరీతమైన ఇష్టం ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఎక్కువగా మహిళలు.. పండగలు, పెళ్లిళ్లు సహా ఇతర శుభకార్యాల వేళ బంగారు ఆభరణాల్ని ఎక్కువగా కొనుగోలు చేసి ధరించాలని చూస్తుంటారు. అయితే.. గత కొంత కాలంగా దీనికి డిమాండ్ తగ్గింది. బంగారం ధరలు ఈ కాలంలో విపరీతంగా పెరగడమే ఇందుకు కారణం. గతేడాది గోల్డ్ రేట్లు ఏకంగా 70 శాతానికిపైగా పెరిగాయి. ఇదే సమయంలో ఈ ఏడాది కూడా ఆరంభంలో పెరిగినా.. తర్వాత అమెరికా- ఇరాన్ యుద్ధం నేపథ్యంలో స్వల్పంగా తగ్గాయి. అయినప్పటికీ మరీ ఎక్కువేం తగ్గలేదు. దీంతో ఇప్పటికీ గరిష్ఠ స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి.ఇక భారత ప్రధాని నరేంద్ర మోదీ కొద్ది రోజుల కిందట బంగారం కొనుగోళ్లకు సంబంధించి ఒక కీలక ప్రకటన చేశారు. విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని.. దీనిని ఆదా చేసేందుకు బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు నిలిపివేయాలని.. పండగలు, ఇతర శుభకార్యాలు ఉన్నా కూడా పసిడి కొనుగోళ్లను వాయిదా వేయాలని సూచించారు. భారతీయులు.. బంగారానికి సంబంధించి ఎక్కువగా దిగుమతులపైనే ఆధారపడుతుంది కాబట్టి.. దిగుమతి బిల్లు పెరిగి విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుందని అన్నారు.అయితే మరి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు తర్వాత భారతీయులు.. బంగారం కొనుగోళ్లను తగ్గించారా అంటే.. అలా జరగకున్నా ట్రెండ్ మార్చేశారని తెలుస్తోంది. పసిడి కొనుగోళ్లకు సంబంధించి.. వినియోగదారుల ధోరణిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని తెలుస్తోంది. గతంలో కొత్త ఆభరణాల్ని కొనుగోలు చేసేందుకు పూర్తి మొత్తం డబ్బులు చెల్లించేవారు.. కానీ ఇప్పుడు మాత్రం తమ దగ్గర ఉన్నటువంటి పాత బంగారు ఆభరణాల్ని ఇచ్చి వాటి విలువకు కొంత అదనపు మొత్తం జోడించి.. కొత్త డిజైన్లు ఎంపిక చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది.వాస్తవంగా చెప్పాలంటే.. పాత బంగారం ఇచ్చి కొత్త బంగారం తీసుకోవడం అనేది కొత్త విషయం ఏమీ కాకపోయినా.. గతంలో దీనిపై ఎక్కువగా ఆసక్తి చూపించేవారు కాదు. అప్పట్లో బంగారం స్వచ్ఛతను సరిగా అంచనా వేస్తారా? వేయరా? వేరే దుకాణాల్లో కొనుగోలు చేసిన ఆభరణాలకు సరైన ధర ఇస్తారా లేదా? అదనంగా ఛార్జీలు ఏమైనా విధిస్తారా.. ఇలాంటి సందేహాలతో చాలా మంది దీనికి దూరంగా ఉండేవారు. అయితే ఇప్పుడు హాల్ మార్కింగ్ వ్యవస్థ పకడ్బందీగా అమలు చేస్తుండటం, ఆధునిక టెస్టింగ్ పద్ధతులు అందుబాటులోకి రావడంతో చాలా మందిలో ఒకప్పటి భయాలు తగ్గుతున్నాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతం బంగారం ధరలు అధిక స్థాయిల్లో ఉన్న నేపథ్యంలో పాత బంగారు ఆభరణాల్ని మార్పిడి చేసుకోవడం అనేది ఆర్థికంగా ప్రయోజనకర నిర్ణయం అని చెబుతున్నారు.ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారం దిగుమతి చేసుకుంటుంది కాబట్టి.. పాత ఆభరణాల్ని రీసైక్లింగ్ చేయడం.. మార్పిడి చేసుకోవడం పెరిగితే అప్పుడు కొత్త బంగారం దిగుమతుల అవసరం కూడా కొంత మేర తగ్గుతుంది.

## డివిజన్ల వారీగా వర్షాకాల సన్నద్ధత కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి : అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**పెద్దపల్లి, జూన్ 2, ప్రజాబలం ప్రతినిధి :** డివిజన్ వారీగా వర్షాకాల సన్నద్ధత కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ ఆదేశించారు. ఈ మేరకు వార్డు అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ఋతు పవనాల ప్రభావం ఈ దఫా ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని అన్నారు. డివిజన్ లో కాలువల్లో పూడిక తీత పనులు నిర్వహించడం, లోతట్టు ప్రాంతాలను గుర్తించడం, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం లాంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి 15 రోజులకొకసారి నగర పాలక సంస్థ ఉపరితల జలశయాలను శుభ్ర పరచాలని అన్నారు. నీటి నాణ్యత పరీక్షించడానికి టెయిల్ ఎండ్ ప్రాంతాల్లో తరచుగా క్లోరిన్ టెస్ట్ లు చేపట్టాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గడువు ఈ నెల 12 తో ముగిసిపోనున్న నేపథ్యంలో జూన్ 4, 6, 8, 10 తేదీలలో వార్డు సభలు నిర్వహించడానికి సన్నాహాలు చేయాలని అన్నారు. వార్డు సభల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మునిసిపల్ ఆస్తులను గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్, సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, ఎసిపి శ్రీహరి , టిపిఎస్ నవీన్, ఆర్ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులు జిల్లాకు గర్వకారణం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్-02, ప్రజాబలం ప్రతినిధి :** పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన యువతులు సిలివెరి శ్రీజ, చిప్ప శశివర్షిణి భారత సైన్యంలో అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపికైన యువతులను కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ దేశ సేవ కోసం భారత సైన్యం, భారత వైమానిక దళంలో చేరడం ఎంతో గౌరవప్రదమైన విషయమని అన్నారు. యువశక్తి ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందిన ఇద్దరు యువతులు అగ్నివీర్ వాయు విభాగానికి ఎంపిక కావడం జిల్లా యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా నుంచి మరింత మంది యువత, ముఖ్యంగా యువతులు భారత సైన్యం, వైమానిక దళం, నౌకాదళం వంటి రక్షణ రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువశక్తి ప్రోగ్రామ్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, మార్గదర్శనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా అధికారులకు, యువశక్తి ప్రోగ్రామ్ నిర్వాహకులకు, శిక్షణ అందించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం - అభివృద్ధి- సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన... ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు




**పెద్దపల్లి, జూన్ - 02, ప్రజాబలం ప్రతినిధి :** సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన



అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జూన్ 2 నుంచి అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు పరిశుభ్రత, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు. జిల్లాలోని 547 పాఠశాలల ద్వారా సుమారు 37 వేల మంది విద్యార్థులకు విద్య అందుతోందని, ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో 96 శాతం హాజరు నమోదవుతోందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ.17 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, రూ.66 లక్షలతో భవిత కేంద్రాలను అభివృద్ధి చేశామని, పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. అభయహస్తం కార్యక్రమం కింద జిల్లాలో 9,823 కొత్త తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 8,978 మంది కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 1,18,953 మంది లబ్ధిదారులకు 4,73,691 గ్యాస్ సిలిండర్లను రూ.14.03 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని తెలిపారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య ,ఆర్డీఓ బి. గంగయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక జెండాను ఆవిష్కరించిన మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి 02-6-2026** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా బిజెపి కార్యాలయంలో తెలంగాణ 12వ ఆవిర్భవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బిజెపి రథసారథి నరేంద్ర మోడీ సారథ్యంలో సుష్మ స్వరాజ్ పోరాటం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కొరకు ప్రతినిత్యం పాటుపడుందని వారు గుర్తు చేశారు. 12 జాతీయ జెండాలను భీమేశ్వర రిసార్ట్ వద్ద ఎగిరేసారు. బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వందలాదిమంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను ఇప్పటివరకు నిస్వార్థపరుల చేతికి పగ్గాలు ఇవ్వడం జరిగిందని రానున్న ఎన్నికల్లో దేశం కోసం ధర్మం కోసం పాటుపడే బిజెపిని ఆదరించి అభివృద్ధికి తోడ్పడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, మల్లేశం కృష్ణస్వామి, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, బాలరాజు, బండ మల్లేశం, మైలారం శ్రీనివాస్, బిల్లా కృష్ణ హరి, నామాల శేఖర్, తదితరులు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## జూన్ 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు, నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2. కలెక్టరేట్** ంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిలు (సి సి ఎస్), కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలతో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 3వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభల కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళిక ఏర్పాట్లు, వ్యవసాయం, ఐ ఐ సీపీడీ, ఇంధనశీ, పీఆర్ ఐ ఆర్డీ (పి ఆర్ ఐ ఆర్ డి), ఎంఏ (ఎంఏ), ప్రణాళిక, విపత్తు నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.




ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటు గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల్లో పచ్చదనం పెంచేందుకు చెట్లు నాటడం, వర్షాభావ పరిస్థితులు వస్తే ఏ విధమైన పంటలు సాగు చేయాలి, సురక్షిత. మంచినీరు సరఫరా, పంటలు మార్పిడి తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ నెలలో ప్రారంభమయ్యే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్)పై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. రైతులు పంటల మార్పిడి పద్ధతులను అనుసరించి అధిక ఆదాయం వచ్చే పంటల సాగుకు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాల సన్నద్ధత, మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ శాఖతో పాటు అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామ, వార్డు సభల నిర్వహణకు షెడ్యూల్ సిద్ధం చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మండలాల వారీగా సాగు చేయాల్సిన పంటలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి ఐ ఓ అప్పలనాయుడు, డి ఏ ఓ సురేష్ కుమార్, డి హెచ్ ఓ సంజీవరావు, డి ఆర్ డి ఓ చంద్ర శేఖర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ, నిరాశ్రయ చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2** ములుగుమంగళవారం ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన బాలసదనం చిల్డ్రన్స్ హోమ్ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరమైన చిన్నారులకు సురక్షితమైన వసతి,నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, మెరుగైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. చిన్నారుల సంక్షేమం, భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.




అనాథ బాలలు, తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు ప్రభుత్వ సంస్థలే కుటుంబ సభ్యులుగా నిలవాలని పేర్కొన్నారు.

ప్రేమతో, ఆప్యాయతతో ఆదరించి ఉన్నత భవిష్యత్తు వైపు వారిని నడిపించాలని సూచించారు.

బాలసదనాలు, కౌన్సెలింగ్ కేంద్రాలకు వచ్చే బాధిత మహిళలు, బాలికలతో అధికారులు, సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. తమ కుటుంబ సభ్యులకు కూడా చెప్పుకోలేని బాధలను సంక్షేమ కేంద్రాల్లో స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం కల్పించాలని అన్నారు. బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపి, జీవితంపై నమ్మకం పెంచి, స్వయం సమర్థులుగా తీర్చిదిద్దడం ప్రతి సిబ్బంది బాధ్యత అని తెలిపారు.

బాలసదనం కేవలం వసతి గృహం మాత్రమే కాదని, చిన్నారుల ఆశయాలు, కలలు సాకారం అయ్యే ఆత్మవిశ్వాస కేంద్రంగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులకు కుటుంబ వాతావరణంలో ప్రేమ, ఆప్యాయత, విద్యా అవకాశాలు కల్పించడం ద్వారా వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రతి చిన్నారికి నాణ్యమైన సంరక్షణ, విద్య, ఆరోగ్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, వారి భవిష్యత్తు బంగారు బాటలో సాగేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన శిక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి బాలిక విద్యను పూర్తి చేసుకుని తన కాళ్లపై తాను నిలబడే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**లబ్ధిదారులకు పథకాలు పంపిణీ**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**








**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ -02 (ప్రజా బలం (ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

స్టాళ్ల పరిశీలన

అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండానుఎగరవేయడంజరిగింది




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 02 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఈరోజుమంగళవారం నర్సాపూర్, లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, జాతీయ జెండాను ఎదురవడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ శ్రీ, ఓబీసీ మోర్చా రాష్ట్రఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ , కౌన్సిలర్ శ్రీకాంత్ , కౌన్సిలర్ నిరంజన్ , నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నిరుడి చంద్రయ్య , నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి , సంఘసాని రాజు, సిద్దు ,చందు, మరియు తదితరులు పాల్గొన్నారు

## మర్పల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కాశీనాథ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 2(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం సోమవారం మర్పల్లి మండల ఎస్టీ సెల్ సమావేశంలో పాల్గొన్న మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్పల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులుగా నూతనంగా పట్లూర్ అనుబంధ గ్రామం అయినాకట్టే పాడు తండా కాశీనాథ్ ను అందరి సమక్షంలోఎంపిక చేయడం జరిగిందని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, పట్లూరు గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు

## ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయాలి
### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సీఎస్ సమీక్ష




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 2:** ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణరావు నేడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు ఏర్పాట్లతో పాటు పర్యావరణ వారోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన పర్యావరణ అవగాహన కార్యక్రమాలను సమీక్షించారు.

కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 4, 6, 8 మరియు 10 తేదీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు మరియు పట్టణ వార్డుల్లో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. పాలన, అభివృద్ధి మరియు ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సభలను సమర్థవంతమైన వేదికగా ఉపయోగించాలని సూచించారు.




భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూజూవఏఊఝశ్రీ ×త్‌వఅంఱజవ =వజఱంఱశీఅ - ూ×=) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్నికల జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

అలాగే, పంటల వైవిధ్యీకరణ (జతీశీజూ ణఱఙవతీంఱటఱఅఝఅశీఅ) గురించి రైతులకు అవగాహన కల్పించి, స్థిరమైన మరియు లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించాలని సూచించారు. వర్షాకాల సన్నద్ధత చర్యలు, వర్షాకాలానికి ముందు మరియు వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

పారిశుధ్యం మరియు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంతో పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు (ూశీశ్రీఱఎ ఔూర్వ మీఋఖుస్త్రవఎవత్‌ =బశ్రీవం) గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో సమాజం చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

గ్రామ సభలు, వార్డు సభల ద్వారా చేపట్టే కార్యక్రమాలు, ఇప్పటికే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద అమలవుతున్న థీమాటిక్ వారాల కార్యక్రమాలకు అదనంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా మరియు ప్రజల భాగస్వామ్యం గరిష్ఠ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమాజ భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెప్పుతూ, గ్రామ సభలు మరియు వార్డు సభల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల (ూఎ+) సభ్యులు, సంఘ నాయకులు మరియు ఇతర భాగస్వాములను చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు మరియు అవగాహన ప్రచారాలు ప్రతి ఇంటికీ చేరేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

## గ్రామీణాభివృద్ధికి కొత్త రూపు ఇందిరమ్మ ఇళ్లతో
### పేదల సొంతింటి కల సాకారం మంత్రిసీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 గోవిందరావుపేట్**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా

మంగళవారం గోవిందరావుపేట మండలం రంగాపూర్ గ్రామంలో 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, ఇండ్ల నిర్మాణాలకు,పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల నిధులతో జాతీయ రహదారి-163 నుండి రాఘవపట్నం వరకు రహదారి విస్తరణతో పాటు జంపన్న వాగుపై వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు



అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాఘవపట్నం-ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రూ.4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించిన 98 ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబ జీవితంలో ఒక మధురమైన ఘట్టమని,పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని స్పష్టం చేశారు.

జాతీయ రహదారి నుంచి రాఘవపట్నం రహదారి విస్తరణ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని,మేడారం మహా జాతరకు ఉపయోగపడుతుందని నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇప్పలగడ్డ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా మంత్రి అనసూయ సీతక్కను శాలువతో సత్కరించి ఇండ్లను మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేశారు.

అనంతరం మంత్రి సీతక్క గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ


, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, ఎంపీ ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా చెట్టుకు ఉరివేసుకొని రైతు ఆత్మహత్య



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 02 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** చెట్టుకు ఉరి వేసుకొని అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన, మండల కేంద్రమైన చౌటకూర్, లోని గ్రామ శివారులో చోటు చేసుకుంది, పుల్కల్ ఎస్సై విశ్వజన్,తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన రైతు శ్రీశైలం (47) కుటుంబంలో గత కొద్ది రోజులంగా, ఘ్రాతగాదాలం, చేసుకుంటున్నాయని, దీంతో శ్రీశైలం తీవ్ర మనస్థాపానికి గురై, ఈ గొడవలే ఆయన ఆత్మహత్యకు దారి చేశాయని ప్రాథమిక విచారణలో వెళ్ళడైందని, మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పుల్కల్ పోలీసులు కేసు నమోదు చేశారు, ఈ మరణం వెనుక ఉన్న అసలు కారణాలను, తెలుసుకోవడానికి పోలీసులు లోతుగా, విచారణ చేస్తున్నారు, మృతదేహాన్ని తహసిల్దార్ కృష్ణయ్య, ఆర్.ఐ ,ప్రమోద్ కుమార్, పుల్కల్ ఎస్ఐ, ఎన్,విశ్వజన్ , పరిశీలించారు, అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చినట్లు, పుల్కల్ ఎస్ఐ ఎన్,విశ్వజన్, తెలియజేశారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ అవిర్భవ వేడుకలు.. జాతీయ జెండాను ఎగరవేసిన ఏసీపీ నరేష్ రెడ్డి



**కూకట్పల్లి (ప్రజాబలం ) జూన్ 02** :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ అవతరణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఏసీపీ నరేష్ రెడ్డి తొలుత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాల ఆలపనతో పోలీస్ స్టేషన్ ఆవరణలో దేశభక్తి పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఏసీపీతో పాటు బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహా రాజు, డీఐ సక్రమ్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి పోలీస్ సిబ్బందికి, ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ. ఎంతోమంది ఉద్యమకారుల సుదీర్ఘ పోరాటం, మరెంతో మంది అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే 2014, జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ స్మరణీయం. ప్రస్తుతం తెలంగాణ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రతి పౌరుడు, ప్రతి పోలీస్ అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ
### వ్యర్థాల వేర్వేరు సేకరణపై ప్రజల్లో అవగాహన పెరగాలి: అదనపు కలెక్టర్లు సంగీత, పాండు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం, ఘన వ్యర్థాల వేర్వేరు సేకరణ (సెగ్రిగేషన్)పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, పాండు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వస్త్ర సంచులు, కాగితం సంచులు వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు.,ఇంటి వద్దనే తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని, పరిశుభ్రమైన పరిసరాల నిర్మాణానికి ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై ప్రతి కుటుంబం అవగాహన పెంచుకుని ఆచరణలో పెట్టాలని వారు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎన్. విజయలక్ష్మి,కలెక్టరేట్ ఏఓ పాల్గొన్నారు.

## పట్లూర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ పరుశురాం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 2 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో జెండా ఆవిష్క రించడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసి లు నపారి రాజు, మో రంగ పల్లి సురేష్, మహేష్, ఉప సర్పంచ్ అఖిల్, కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ చాట్ల రాకేష్, వైస్ ప్రెసిడెంట్ బంటు పృథ్వీరాజ్,మర్పల్లి మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాశీనాథ్,వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్స్ గ్రామ సెక్రెటరీ గోపాల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు

# భూకబ్జాలే లక్ష్యంగా... అబ్దుల్లా ఖాన్ ఆగడాలు....!





' గత 6 సం॥లుగా ఒకే సర్వే నెం., ఒకే ప్రాంతంలో తిష్టవేసి ఆ ప్రాంతంలోని నిజమైన భూ యజమానులపై దౌరజన్యాలు చేస్తూ, వారి ప్రహరి గోడలను, రూంలను మరియు వారి ఆస్తులను దోచుకుంటూ నిరంతరంగా భూ ఆక్రమాలకు పాలు పడుతూ...

పోలీసు ట్రైనింగ్ కళాశాల ఫార్మసి విభాగంలో పనిచేసిన ఖాన్ తనకు రెవెన్యూ, మునిసిపాలిటీ, విద్యుత్ మరియు కెనాల్ డిపార్టుమెంటులలో తనవాళ్లు వున్నారన్న ధీమతోపాటు ఆయన తన భాయి సాబ్ రాజకీయ నాయకుడిగా చెలామని అవుతూ నిత్యం సపోర్టు చేస్తున్నాడని ప్రచారం చేస్తూ, భూమాఫియాగా మారిన వైనం..

' సుమారు 45 సం॥ల క్రితం స్వర్గీయ కూసం సమయ్యగారు ములుగు రోడ్ ప్రాంతంలోని మట్టెవాడ శివారు (కాకతీయ కాలువ ప్రక్కన) సర్వేనెం, 42లో గల భూమిని ప్లాట్లుగా మరియు ఓపెన్ భూమిని కొనుగోలు చేసుకొన్నారు. అట్టి ప్లాట్లు, భూమిని తన భార్య శ్రీమతి కూసం విజయలక్ష్మి, కూసం సారంగపాణి, కూసం లక్ష్మీతో పాటు తన ఇతర కుటుంబీకులకు ఆస్తిని పంచి ఇచ్చారు. ఇట్టి భూముల పై కొద్ది కాలంగా ఖాన్ గ్యాంగ్ కన్నేసి భూ ఆక్రమణ చేసుకోవాలని నిజమైన యజమానుల ఆస్తులను ధ్వస్వం చేస్తు వస్తున్నాడు.

15 సం॥లుగా టేకు చెట్ల వనం, వేప చెట్లు ఇతర పండ్ల చెట్లను కూసం సారంగపాణి పెంచుతూ సంరక్షిస్తున్నారు.

' కూసం కుటుంబీకుల ఆస్తులపై కన్నేసిన ఖాన్ పలుమార్లు మీ ప్లాట్లను, భూములను అతి తక్కువధరకే ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ తనకు సంబంధించిన ఎంఆర్ఓ కొనుగోలు చేయగలడని చెప్తూ ఇట్టి మీ ఆస్తులను నేను చెప్పిన వ్యక్తికి అమ్మకపోతే విధ్వసం సృష్టిస్తానని చెబుతూ మరియు బయ బ్రాంతూలకు గురి చేస్తున్నడు అందులో భాగంగా ఇటీవల ప్రహారి గోడను, రూంలు, మరియు ఆస్తులు, విలువైన సామానులను దోపిడి చేస్తూ ఆగడాలు చేస్తూ రోజు రోజుకు దుండగుడి విద్వాంసాలు పెచ్చు మీరాయి...

' గడిచిన పది రోజులోనే మూడు సార్లు ప్లాట్లలోని టేకు వనాన్ని టేకు, వేప చెట్లు, ఇతర పండ్ల చెట్లు తగుల బెట్టగా మూడు పర్యాయాలు అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆరిపారు.

పారిశ్రామిక వ్యర్థాలు (టైర్ల లాంటివి) తగుల బెట్టడం వల్ల, వాతావరణ కాలుష్యం ఏర్పడి అట్టి ప్రమాదకరమైన పొగ వల్ల అక్కడే నివాసముంటున్న కూసం కుటుంబీకులు, వయోవృద్దులు మరియు పసిపిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారు.

ములుగు రోడ్ (లోటస్ స్కూల్), 1, జూన్ : సుమారు 45 సం॥ల క్రితం స్వర్గీయ కూసం సమయ్యగారు ములుగు రోడ్ ప్రాంతంలోని మట్టెవాడ శివారు (కాకతీయ కాలువ ప్రక్కన) సర్వేనెం, 42లో గల భూమిని ప్లాట్లుగా మరియు ఓపెన్ భూమిని కొనుగోలు చేసుకొన్నారు. అట్టి ప్లాట్లు, భూమిని తన భార్య శ్రీమతి కూసం విజయలక్ష్మీ, కూసం సారంగపాణి, కూసం లక్ష్మీతో పాటు తన ఇతర కుటుంబీకులకు ఆస్తిని వంచిఇచ్చారు. ఇట్టి భూముల పై కొద్ది కాలంగా ఖాన్ గ్యాంగ్ కన్నేసి భూ ఆక్రమణ చేసుకోవాలని నిజమైన యజమానుల ఆస్తులను ధ్వస్వం చేస్తు వస్తున్నారు.

శుక్రవారం మరియు శనివారం సాయంత్రం అబ్దుల్లాఖాన్, కూసం కటుంబీకుల. ప్లాట్లలోకి చొరడి టేకు చెట్లు, వేప చెట్లకు నిప్పు అంటించగా అదేప్రాంతంలోని కూసం సారంగపాణి ఇంటి వద్ద వున్న వాచ్మెను ఖాన్ బెదిరించాడు. ఈ జరిగిన సంఘటనను వాచ్మెన్ కూసం సారంగపాణికి వివరించగా తాను వెంటనే 100కి ఫిర్యాదు చేయడంవల్ల పోలీసులు అగిగ్నమాపక సిబ్బందికి తెలియజేసి ముందుగా ఘటనాస్థలానికి చేరుకున్నారని వెనువెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్తో వచ్చి మంటను అదుపు చేశారని భారి నష్టం జరుగకుండా నివారించడంతో పాటు పక్కనే వున్న టేకు వనంను కాపాడుకోగలిగానని కూసం సారంగపాణి మీడియాకు తెలిజేశారు. ఈ విషయాన్ని పలుమార్లు అగ్నిమాపక డిపార్టుమెంటు, 100కి ఫిర్యాదు చేయడం జరిగిందని కూసం సారంగపాణి తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన వరుస ఘటనలకు పాలు పడుతున్న అబ్దుల్లా ఖాన్ వల్ల తనకు ప్రాణహాణి వుందని మీడియాకు తెలియజేయడమైంది.

కూసం కుటుంబీకుల ఆస్తులపై నిత్యం ధ్వంసం చేస్తూ బెదిరింపులకు గురిచేస్తున్న అబ్దుల్లాఖాన్పై కూసం సారంగపాణి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ దుండగుడి దుశ్చర్యలు.. పారిశ్రామిక వ్యర్థాలతో పాత టైర్లు పాటు ఇతర ప్లాస్టిక వ్యర్థాలను కాల్చడం వల్ల వాతావర్ణ కాలుష్యాంతోపాటు అక్కడవున్న నివాసితులు అనారోగ్యభారిన పడుతున్నారని కూసం సారంగపాణి మీడియాకు తెలిపారు..

# గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ధన్‌రాజ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** జాంబాగ్ డివిజన్‌లోని ఎంజీఎ మార్కెట్ క్రాస్‌రోడ్‌లో దాసరి రాజ్‌కూమర్ నరేష్ ఆధ్వర్యంలో కెక్





కటింగ్ ప్రోగ్రాంకు ముఖ్యఅతిధిగా ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతె రోహిత్ విచ్చేసి కెక్ కట్ చేసి గోషామహల్ నియోజక వర్గ నాయకులకు కార్యకర్తలకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కెక్ తినిపించినారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మోతె రోహిత్‌కు కెక్ తినిపించి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

గోషామహల్ నియోజకవర్గంలోని అబిడ్స్ క్రాస్‌రోడ్ నెహ్రూ విగ్రహంవద్ద తెలంగాణాను ఇచ్చిన తెలంగాణా తల్లి సోనియాగాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ధన్‌రాజ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతె రోహిత్ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం





చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు మోతె రోహిత్ మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణా కోసం పోరాటం చేసి ఎంతో మంది అమరులైనారు. ఆ అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణాను ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణా ప్రజలు ఎప్పటికి సోనియాగాంధీని మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.సతీష్ ,కన్ను ఫైల్వాన్



,పండిత్ తివారీ ,శ్రీకాంత్ యాదవ్ ,ఆరీఫ్,నాగేష్ ,దాసరి రాజ్‌కూమార్ , శ్రీనివాస్ ,చంద్రమోహన్ యాదవ్ , రాంబాబుగౌడ్, జహంగీర్, ఎస్.కె.అశోక్ , కనకయ్యయాదవ్ , యోగేష్ యాదవ్ ,ఆకాష్ ,చిన్న,నాగేష్ , డా॥ ఎ.శ్రీనివాస్ వంజరి ,సతీష్‌గౌడ్ , శ్యాం సింగ్ ,సుబాష్ (లడ్డూ) ,ఆర్ ఎ వినోద్‌కూమార్ తదితరులు పాల్గోన్నారు.

# హరీశ్ రావు జన్మదినోత్సవం సందర్భంగా పాటల సీడీ ఆవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా**:సంగారెడ్డి/బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యువ నాయకుడు వికాస్ రూపొందించిన ప్రత్యేక పాటల సీడీని మాజీ మంత్రి హరీశ్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు నాయకత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, నిబద్ధత రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు,తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు హరీశ్ రావు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా హరీశ్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.



# నంద్యాలలో ఇల్లు లేని నిరుపేదల కోసం పోరుబాట సిపిఐ

నంద్యాల .జూన్ 2:– ధినంద్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి పి సుశీలమ్మ మహిళా నాయకురాలు సరోజమ్మ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నారు గత సంవత్సరము నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అన్ని వార్డులలో తిరిగి ఇల్లు లేని వారిని వెరిఫై చేసి వారితో ఇంటి స్థలాల అర్జీలను వ్యక్తిగతంగా సచి వాలయాల దగ్గర ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఇప్పించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇల్లు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి భవన నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సభలను విజయవంతం చేయాలి

**ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**డిజాస్టర్ మేనేజ్‌మెంట్, వాటర్ లాగింగ్ నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి**

**ప్రతి మండలం, మున్సిపాలిటీలో ప్రిపరేటరీ సమావేశాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు,మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక, గ్రామ-వార్డు సభల నిర్వహణ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న పర్యావరణ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు,కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభల ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను సమగ్రంగా రూపొందిస్తున్నట్లు చెప్పారు,అనంతరం జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రతి మండలం,మున్సిపాలిటీలో ముందస్తు సన్నాహక సమావేశాలు నిర్వహించి సభల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు,గ్రామ, వార్డు సభల్లో ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఏ పంటలు సాగు చేయాలి, ఆయిల్‌పామ్, ఉద్యానవన పంటలు, ఫార్మర్ రిజిస్ట్రీ, నానో యూరియా వినియోగం వంటి అంశాలను వివరించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు,రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళికను రూపొందించాలని, వరదలు, భారీ వర్షాల సమయంలో సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు,ముఖ్యంగా పట్టణాలు, గ్రామాల్లో వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు,సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేసి గ్రామ, వార్డు సభలను ప్రజలకు ఉపయోగకరమైన వేదికలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు,ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, సబ్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ పరిరక్షణకు కోసం కృషి

**- డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్**

**- విశ్వహిందూ మహా సంఘ్ రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం**

**జహీరాబాద్, జూన్ 2 ప్రజా బలం ప్రతినిధి :** సనాతన హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం దేవాలయాలు, ఆశ్రమాలు, మఠాలు, పీఠాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయంతో పనిచేస్తామని విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు, మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. మఠాధిపతులు, పీఠాధిపతులతో కలిసి ధార్మిక చైతన్యాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. జరా సంఘం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో





పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సోమేశ్వర శివాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వ హిందూ మహాసంఘ్ భారత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య నుంచి విచ్చేసిన వేదాంత గోవిందాచార్యులు, ఇతర పీఠాధిపతులతో కలిసి ఆయనను సన్మానించి నియామక పత్రాన్ని ప్రదానం చేశారు. అంతకుముందు ఆశ్రమంలో లక్ష జప యజ్ఞం, రుద్ర యజ్ఞం, మహా మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాధు-సంతుల సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మఠాధిపతులు, పీఠాధిపతులు, సాధు-సంతులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రస్ట్ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## ఈ నెల 8 తేదిన నిర్వహించనున్న యోగ కార్యక్రమ, స్థల పరిశీలన ఏర్పాట్లను పరిశీలించిన. జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ.

ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు, జూన్ : 02, 'యోగాంధ్ర ఉద్యమం - 2026' కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండం వద్ద శనివారం (8వ తేదీన) జరగనున్న యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి మత్స్య గుండాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మత్స్యగుండం పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నెల 8తేదీన యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఉద్యమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, యోగ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, భద్రత, మౌలిక వసతుల కల్పనపై స్థానిక అధికారులకు ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ మటన్ శాంతి కుమారి, మండల తహసిల్దార్, ఎంపీడీవో రమాదేవి ,జిల్లా, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-- జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు**

**-- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 2:**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లతో కలిసి కె.కేశవరావు పోలీసు గౌవర వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా కె.కేశవరావు మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి పురోగతిని సందేశం ద్వారా వివరించారు.

జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్నొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశంలోనే కాక, ప్రపంచ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించటం జరుగుతుందన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని, రాష్ట్రాన్ని CURE (Core Urban Region Economy), PURE (Peri Urban Region Economy), RARE (Rural Agricultural Region Economy) గా వర్గీకరించుకుని వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయరంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా ఎదగడానికి ప్రణాళికలు రూపొందిశీచటం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన ముగ్గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నాము వద్ద పూల గుచ్ఛాలతో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కీసర ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ వేడుకలలో డిఆర్ ఓ మాలతి, ఇంచార్జ్ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ సుజాత, వ్యవసాయ శాఖ చంద్రకళ, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి డిఆర్డిఓ సాంబశివరావు, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, డిటిఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్లోన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 2:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర గ్రంథాలయం, మేడ్చల్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పటికీ, ముఖ్యంగా గత మూడు సంవత్సరాలలో అభివృద్ధి మరింత వేగవంతమైందన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

అనంతరం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉద్యమం అంటే ఆవేశం కాదు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్, 02 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్ల:**తెలంగాణ కోసం సాగిన ప్రతి అడుగు వెనుక ఎన్నో త్యాగాలు, ఎన్నో కలలు, ఎన్నో ఆశలు దాగి ఉన్నాయి,ప్రజల ఆకాంక్షలను బలంగా వినిపిస్తూ, తెలంగాణ సాధన కోసం కట్టుబాటుతో పనిచేసిన అనాటి ఉప ముఖ్యమంత్రి, నేటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పోరాటం స్ఫూర్తిదాయకం.ఆ రోజుల జ్ఞాపకాలను మరోసారి మీ ముందుకుతీసుకొస్తునశీ,అవమానాలుఅసమానతలను, ఆత్మగౌరవమే ఊపిరిగా,స్వరాష్ట్రం కోసం, ఆసువులు బాసినఅమరవీరులను,స్మరించుకుంటూ, ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.

## ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

## మండిపడ్డ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్



హైద్రాబాద్ జూన్ 2 ;రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్న నెపంతో, దాన్ని నింపుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను దారిదోపిడీ చేస్తోందని తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రభా గౌడ్ మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతూ

బీజేపీ ఉద్యోగుల హెల్త్ కార్డ్‌లకు వ్యతిరేకం కాదని, కానీ దానికి ఒక సరైన ప్రణాళిక ఉండాలని ఆయన పేర్కొన్నారు. కనీసం జీఓ ఆర్డర్ లేకుండా, హెల్త్ కేర్ ట్రస్ట్ గానీ, ఒక సీఈఓను గానీ నియమించకుండా ఈ ప్రక్రియను నడపడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులతో చర్చలు జరిపి, ఎంపానెల్డ్ ఆసుపత్రుల జాబితాను, రోగాల వారీగా ప్యాకేజీల వివరాలను వెంటనే పబ్లిష్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ప్రీమియం తీసుకోకుండా 'ఆయుష్మాన్ భారత్' ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల జేబులు గుల్ల చేస్తోందని విమర్శించారు.

ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇద్దరి దగ్గరా కట్ చేస్తూ, ఏడాదికి రూ. 40,000 వరకు లాక్కోవడం వల్ల ఇది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంటే కాస్ట్‌లీగా మారిందన్నారు. 25 ఏళ్లు పైబడిన పిల్లలకు ఇది వర్తిస్తుందా? ప్రీమియం లిమిట్ ఎంత? అనే విషయాలపై స్పష్టత లేదని, కేవలం 36% మంది మాత్రమే ఆన్‌లైన్ నమోదు చేసుకున్నా, మిగతా అందరి జీతాల్లో కోత విధించడం దారుణమని ప్రభా గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల నేడు ఉద్యోగ సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని గుర్తుచేశారు. ఒకపక్క రైతులను, మరోపక్క ఉద్యోగులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మేల్కొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకపోతే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ప్రభా గౌడ్ హెచ్చరించారు.




వికారాబాద్ జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది . కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ గా చేసినటువంటి ప్రొఫెసర్ లిల్లీ మేరీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవటం జరిగింది.

## ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సోనియా గాంధీ నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది..సత్యం శ్రీరంగం

### త్యాగాల పునాదులపై నిర్మించబడిన తెలంగాణ నేడు ప్రగతి శిఖరాలను అధిరోహిస్తోంది...




**కూకట్పల్లి (ప్రజాబలం ) జూన్ 02:**తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్ష్యులు శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కేపిహెచ్బి కాలనీ మొదటి రోడ్ లో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కారించి, తెలంగాణ కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలు, అనేక మంది చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలో ప్రజలు చూపిన ఐక్యత, పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇచ్చిన మాటపై నిలబడి, రాజకీయ ఒత్తిళ్లు, ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మొక్కవోని దీక్షతో రాష్ట్ర ఏర్పాటుకు కీలక నిర్ణయాలు తీసుకోవడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయాయి. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం పన్నెండేళ్లు పూర్తి చేసుకొని పదమూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న వేళ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమం ప్రజల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అందిస్తోంది అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' లక్ష్యంతో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తూ ప్రజాదరణ పొందుతోంది. మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది.పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గా లకు సామాజిక న్యాయం చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, డివిజన్ ల అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జనరల్ సెక్రెటరీ రాజేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సభ్యుడు ఫణీంద్ర కుమార్, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, పొడుగు అప్పారావు, శంకర్ కలికోట, సూరిబాబు, నితీష్ గౌడ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కొమ్ము బాబు, మల్లి బాబు, మహిళా నాయకురాలు బండి సుధా, స్వరూప గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, దారల వనజ, సరోజ, స్వాతి రెడ్డి, కోమలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ కళ్యాణ్, దుర్గాప్రసాద్, భార్గవ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారతదేశ నీటి పరిరక్షణ ప్రయత్నాలను వేగవంతం చేస్తున్న" సే ట్రీస్

### 50 కి పైగా చెరువుల పునరుద్ధరణ

### 5 బిలియన్ లీటర్ల పునరుజ్జీవనం

హైద్రాబాద్ జూన్ 2:భారతదేశంలో వేసవి ప్రారంభం మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పాటు, దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో పెరుగుతున్న నీటి కొరత సమస్యను దృష్టిలో ఉంచుకుని, సేట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ (SayTrees Environmental Trust) చెరువుల పునరుద్ధరణ మరియు సాంప్రదాయ నీటి వ్యవస్థల పునరుజ్జీవనంపై పని చేస్తూ భారతదేశం అంతటా తన నీటి పరిరక్షణ కార్యక్రమాలను తీవ్రతరం చేసింది. దేశంలోని అనేక ప్రాంతాలలో భూగర్భ





జలాలు క్షీణించడం మరియు అసాధారణ వర్షపాత విధానాలు వంటి సంక్షోభాలను ఎదుర్కొంటున్న తరుణంలో, సహజ నీటి వనరులను పునరుద్ధరించడానికి ,తదుపరి విపత్తుల నుండి భవిష్యత్తును రక్షించడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరంగా అనిపిస్తోంది.

సే ట్రీస్ ఇప్పటివరకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో 50 కి పైగా చెరువులు మరియు జలాశయాలను పునరుద్ధరించింది, అలాగే 30 కి పైగా సాంప్రదాయ బావులను పునరుజ్జీవింపజేసింది. దీని ద్వారా 5 బిలియన్ లీటర్లకు పైగా నీటి నిల్వ సామర్థ్యాన్ని చేకూర్చింది. ఇటువంటి కార్యక్రమాలు మెరుగైన భూగర్భ జలాల రీఛార్జ్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో వరదలను నివారించడానికి సహాయపడతాయి.



తన దీర్ఘకాలిక పర్యావరణ దార్శనికతలో భాగంగా, సే ట్రీస్ 2030 నాటికి 50 బిలియన్ లీటర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2035 నాటికి భారతదేశం అంతటా 300 చెరువులను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీర్ఘకాలిక భూగర్భ జలాల రీఛార్జ్ మరియు వాతావరణ స్థితిస్థాపకతపై నిరంతర దృష్టితో, దేశంలోని మరిన్ని పట్టణ మరియు గ్రామీణ పర్యావరణ వ్యవస్థలలో తన నీటి పునరుద్ధరణ కార్యక్రమాలను విస్తరించడానికి కూడా ఈ సంస్థ యోచిస్తోంది.

తెలంగాణలో, సే ట్రీస్ హైదరాబాద్ చుట్టుపక్కల పలు చెరువుల పునరుద్ధరణ ప్రాజెక్టులను చేపట్టింది, ఇందులో కొత్తూరులోని గోదుమకుంట చెరువు , సాయి రెడ్డి చెరువుల పునరుద్ధరణ ఉన్నాయి. ఈ కార్యక్రమాలు నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుజ్జీవింపజేయడానికి, భూగర్భ జలాల రీఛార్జ్‌ను మెరుగుపరచడానికి, జీవవైవిధ్యాన్ని పెంపొందించడానికి మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో వాతావరణ స్థితిస్థాపకతను బలోపేతం చేయడానికి సహాయపడ్డాయి. ఈ సంస్థ బోధికుంట చెరువు మరియు తుంగకుంట చెరువు వంటి చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలపై కూడా పని చేస్తోంది, ఇది పట్టణ మరియు పరిసర ప్రాంతాల నీటి పర్యావరణ వ్యవస్థల పునరుజ్జీవనానికి దోహదం చేస్తుంది. అదనంగా, సేట్రీస్ బహిరంగ బావుల పునరుద్ధరణ ద్వారా సాంప్రదాయ నీటి పరిరక్షణ ప్రయత్నాలకు మద్దతునివ్వడం కొనసాగిస్తోంది, ఇది స్థానిక నీటి భద్రత మరియు భూగర్భ జలాల రీఛార్జ్‌ను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు పీడిత ప్రాంతమైన అనంతపురంలో, సేట్రీస్ సహాయంతో నేల తేమ శాతాన్ని మెరుగుపరచడానికి మరియు వాతావరణ మార్పుల ప్రభావాలకు వ్యతిరేకంగా రైతులలో స్థితిస్థాపకతను పెంచడానికి నీటి పరిరక్షణ మరియు ఆగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అటవీ) కార్యక్రమాలను చేపట్టారు.

కర్ణాటక, తెలంగాణ మరియు తమిళనాడులలో, చెరువుల పునరుజ్జీవనం, బావుల పునరుద్ధరణ మరియు మొత్తం నీటి పర్యావరణ వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో పునరుద్ధరణ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

ఇటువంటి నీటి పునరుద్ధరణ కార్యకలాపాలలో పూడిక తీయడం, గట్లు (కట్టలు) నిర్మించడం, నీటి వనరుల ఇన్లెట్ మరియు అవుట్‌లెట్లను మెరుగుపరచడం మరియు మొత్తం పర్యావరణ పునరుద్ధరణ వంటివి ఉంటాయి.

ఈ కార్యక్రమం గురించి సేట్రీస్ వ్యవస్థాపకుడు మరియు ట్రస్టీ అయిన కపిల్ శర్మ మాట్లాడుతూ,

"ప్రతి వేసవిలోనూ మనం తక్కువగా అంచనా వేసే నీటి వ్యవస్థలపై మనకున్న ఆధారపడటాన్ని ఇది గుర్తు చేస్తుంది. చెరువులు మరియు బావుల వంటి నీటి వ్యవస్థల పునరుద్ధరణ అనేది కేవలం పర్యావరణ పరిరక్షణ కోసం మాత్రమే కాదు, రాబోయే సంవత్సరాల్లో నీటి సరఫరాను నిర్ధారించే ఒక సాధనం" అని అన్నారు.

సేట్రీస్ వ్యవస్థాపకుడు, ట్రస్టీ మరియు సీఈఓ అయిన లెఫ్టినెంట్ కమాండర్ దేవకాంత్ పయాసి (రిటైర్డ్.) మాట్లాడుతూ:

"నీటి విషయంలో భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి స్పష్టమైన, స్కేలబుల్ (విస్తరించదగిన) విధానాలు అవసరం. మేము ఉన్న నీటి వనరులను పునరుజ్జీవింపజేయడానికి కృషి చేస్తున్నాము, ఇది స్థానిక స్థాయిలో భూగర్భ జలాల మట్టాలను రీఛార్జ్ చేయడానికి మరియు నీటి కొరత యొక్క ఒత్తిడిని తగ్గించడానికి మాకు సహాయపడుతుంది. ఇవి దేశవ్యాప్తంగా అవలంబించగల విధానాలు." అని చెప్పారు.

ఈ ప్రాజెక్టుల స్థిరమైన అమలు కోసం సేట్రీస్ స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు మరియు వ్యాపార భాగస్వాములతో కలిసి పని చేస్తుంది. పునరుద్ధరించబడిన నీటి వనరులను నిర్వహించడంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్) అత్యంత కీలకమైనదని నిరూపితమైంది.

వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న ముప్పుల దృష్ట్యా, భారతదేశం ఎదుర్కొంటున్న నీటి సంక్షోభాన్ని, ముఖ్యంగా వేసవి కాలంలో పరిష్కరించడానికి అత్యంత సమర్థవంతమైన చర్యలలో ఒకటిగా భావిస్తూ, నీటి వనరుల పునరుద్ధరణ కార్యక్రమాలను అమలు చేయడం పట్ల సేట్రీస్ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

సే ట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ గురించి..

సేట్రీస్ ఎన్విరాన్‌మెంటల్ ట్రస్ట్ అనేది భారతదేశం అంతటా ఆగ్రోఫారెస్ట్రీ (వ్యవసాయ అటవీ), నీటి పరిరక్షణ మరియు పట్టణ అటవీ పెంపకంపై పనిచేస్తున్న ఒక సామాజిక ఆధారిత పర్యావరణ సంస్థ. 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడం, 20,000ం కంటే ఎక్కువ మంది రైతులను భాగస్వామ్యం చేయడం మరియు 50 కి పైగా నీటి వనరులను పునరుద్ధరించడంతో, ఈ సంస్థ పర్యావరణ వ్యవస్థలను పునరుత్పత్తి చేసే మరియు జీవనోపాధికి తోడ్పడే సైన్స్ ఆధారిత, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెడుతుంది.





**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు 7 గురికి మంజూరు పత్రాలను అందిస్తున్న బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు హనుమంత రావు

## తెలంగాణ కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ-ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 2** బిఅమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం బిమంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు,బిఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ పోరాటంలో అమరులైన వీరులకు ఘన నివాళులు అర్పించారు...బి

బినాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో దశాబ్దాల పాటు ప్రజలు చేసిన ఉద్యమాలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు

.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ కల సాకారమైందని గుర్తు చేశారు

బితెలంగాణ ఉద్యమం అనేది కేవలం రాజకీయ ఉద్యమం మాత్రమే కాకుండా ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు.

అనేక మంది అమరుల త్యాగాలు, ప్రజల పోరాట ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.బిప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని, తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు

బిఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,మహిళా నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హుగ్గెల్లిలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - హెల్మెట్ల పంపిణీ చేసిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ కాశీనాథ్





**జహీరాబాద్, జూన్ 2 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ వేడుకల సందర్భంగా సమాజానికి ఉపయోగపడేలా ఒక ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్‌తో కలిసి సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించుకోవచ్చని, హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం ఇటీవల వెలువడిన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు గ్రామ విద్యార్థులను గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు చదివి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకే ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలలు నెరవేర్చిందని ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ లో దారుణం

## ముళ్ళ పొదల్లో మగ శిశువు



**జహీరాబాద్ జూన్ 2 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ లో దారుణం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన మగ శిశువును ముళ్ల పొదల్లో వదిలేసిన అమానుష ఘటన స్థానికంగా కలకలం రేపింది.న్యాల్‌కల్ పీహెచ్‌సీ వెనకాల అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ మగ శిశువును వదిలేసి వెళ్లారు. ఉదయం ఆ పసికందును గమనించిన గ్రామస్తులు.. వెంటనే ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు, పోలీసుల సహకారంతో శిశువును రక్షించారు. ప్రాథమిక వైద్యం అనంతరం చిన్నారిని సురక్షితంగా సంగారెడ్డిలోని శిశుగృహకు తరలించారు.



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**యోగా విద్యార్థులకు 50 వేల రూపాయలును అందజేసిన ప్రభుత్వ సలహాదారులు బీసీ సంక్షేమ శాఖ శ్రీ హనుమంత రావు




**నాంపల్లి ప్రజాబం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి మరియు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్‌గౌడ్ రాజ్యసభసభ్యులు అనిల్‌కూమర్ యాదవ్ తో కలసి నాంపల్లి అసెంబ్లీ ఎదురుగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన మోత రోహిత్ ముదిరాజ్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

# గవర్నర్‌కు ప్రేమతో... దివ్యాంగురాలి ప్రత్యేక కానుక

### -తెలంగాణ అవతరణ వేడుకల్లో భావోద్వేగ సన్నివేశం.
### - అనుకోని కానుక... గవర్నర్‌ను కదిలించిన అభిమానం
### -అభినందించి, ఆశీస్సులు అందజేసిన గవర్నర్ దంపతులు






హైదరాబాద్, జూన్ 2, 2026:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు లోక్ భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుగుతున్న వేళ, అక్కడ చోటుచేసుకున్న ఓ హృద్యమైన ఘటన అందరి హృదయాలను తాకింది.

అది ఓ దివ్యాంగురాలి అభిమానానికి, ఆత్మవిశ్వాసానికి, కళాప్రతిభకు ప్రతీకగా నిలిచిన అపురూప క్షణం.

జీహెచ్ఎంసీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వైష్ణవి చిన్ననాటి నుంచే జీవిత సవాళ్లతో పోరాడుతోంది. అయితే శారీరక వైకల్యాన్ని ఆమె ఎన్నడూ తన కలలకు అడ్డంకిగా భావించలేదు. తన కాళ్లనే చేతులుగా మార్చుకుని చిత్రకళలో అసాధారణ నైపుణ్యాన్ని సాధించి, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాపై ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా వ్యక్తం చేయాలని వైష్ణవి నిర్ణయించుకుంది.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ చిత్రపటాన్ని తన కాలి వేళ్లతో అద్భుతంగా చిత్రించింది. ఆ చిత్రాన్ని స్వయంగా గవర్నర్‌కు అందించాలన్న ఆమె కోరిక వేడుకల సందర్భంగా నెరవేరింది. గవర్నర్‌ను కలిసి తన కాలి వేళ్లతో గీసిన చిత్రాన్ని అందజేసిన వైష్ణవిని చూసి అక్కడున్న వారంతా భావోద్వేగానికి లోనయ్యారు. చిత్రాన్ని పరిశీలించిన గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు భావోద్వేగానికి లోనయ్యారు.

ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను అధిగమించి కళారంగంలో తనదైన ముద్ర వేస్తున్న వైష్ణవి సంకల్పాన్ని కొనియాడారు.

ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి శ్రీమతి జానకి శుక్లా వైష్ణవిని ప్రత్యేకంగా సన్మానించి మెమెంటో, నగదు ప్రోత్సాహం అందజేశారు. ఆమెకు ఆశీస్సులు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఆ క్షణం కేవలం ఒక సన్మానం మాత్రమే కాదు... ప్రతిభకు శారీరక పరిమితులు అడ్డుకావని, సంకల్పం ముందు అవరోధాలు తలవంచుతాయని చాటిచెప్పిన స్ఫూర్తిదాయక సందేశం.

గవర్నర్‌కు ప్రేమతో వైష్ణవి అందించిన ఆ చిత్రం కేవలం ఒక చిత్రం మాత్రమే కాదు... ఒక దివ్యాంగురాలి హృదయంలోని గౌరవం, అభిమానం, కృతజ్ఞత, ఆత్మవిశ్వాసం కలిసిన అపురూప భావోద్వేగ కానుక.

# కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

### ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం.

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** నిర్మల్:– కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని





ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు.

వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు.

ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ..మాజీ మంత్రి పువ్వాడ..

### కేసీఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి కొట్లాడి మందిని ఏకం చేసి సాధించినదే తెలంగాణ..

**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు జాతీయ జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.

బీఆర్ఎస్ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసీఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసీఆర్ తో కలిసి నడిచామని అన్నారు.



తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులకు అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని సబ్బండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అని గుర్తుచేశారు.

ఆనాటి సమైక్య పాలకులు వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదనే అపోహతో ఆనాడు కేసీఆర్ ను అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారని ఆరోపించారు.

ఖమ్మం జిల్లా జైలులో ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో నడిపింది ఒక్కటి రెండు పార్టీలు మాత్రమే అని పువ్వాడ అన్నారు. 2009లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మళ్లీ కుట్రలు పన్నారని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఇవాళ అమరవీరులకు నివాళులు అర్పించడం గమనార్హం అన్నారు.

ఇవాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు ఆనాడు తెలంగాణను అణచివేయాలని కుట్రలు చేశారని కేసీఆర్ పాలనలో ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంగ్రెస్ నమ్మకద్రోహాన్ని ప్రజలకు వివరించినా కాంగ్రెస్ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని అధికారంలోకి వచ్చాకా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు, గ్యారంటీలను నెరవేర్చకుండా మోసం చేసిందని

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతుంది అసలు కాంగ్రెస్ నాయకులు కాదని విమర్శించారు.

నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వస్తే 11 రోజులు పస్తులు ఉన్న పవన్ కళ్యాణ్ వచ్చి నవ నిర్మాణం చేస్తాననడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు.

రెండు కళ్ల సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడు ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటే రేవంత్ గొప్పతనం అర్థం అవుతుందన్నారు.

ఆనాడు మహారాష్ట్ర సీఎంతో చర్చించిన తెలంగాణ కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని కాంగ్రెస్ కుక్కమూతి పిందెలు కాళేశ్వరం ప్రాజెక్టు పై విషప్రచారం చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు.

కేసీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగినంత ఖమ్మం జిల్లా అభివృద్ధి ఎప్పుడు ఎవరూ చేయలేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని ఇది జెన్ జీ కాలం అని యువతకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తాం నాయకత్వం ఇస్తాం యువత కోసం నేను సైతం పక్కకి జరిగేందుకు సిద్ధంగా ఉన్నానని పువ్వాడ అన్నారు.

కేసీఆర్ హయాంలో మహిళలకూ 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని మహిళలకు జాతీయ పార్టీలు అన్యాయం చేశాయని రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు, ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ఖమ్మం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ నగర,మండల అధ్యక్షులు పగడాల నాగరాజు,వీరు నాయక్, మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం,గుండాల(RJC) కృష్ణ,ఖమర్,బచ్చు విజయ్ కుమార్,నాయకులు గిరిబాబు మనీషా లక్ష్మి,ఉద్యమ నాయకులు ఉప్పల వెంకట రమణ,బొమ్మెర రామ్మూర్తి, తిరుమల్ రావు,తాజుద్దీన్ మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,మక్బుల్, శీలంశెట్టి వీరభద్రం,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,పసుమర్తి రామ్మోహన్, బుర్రి వెంకట్ కుమార్,బత్తుల మురళి,మాటేటి నాగేశ్వరరావు, పల్లా రోజ్ లీనా,బిక్కసాని ప్రశాంతి జస్వంత్,పగడాల శ్రీవిద్య,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,షకీనా,ధనలక్ష్మి లీగల్ సెల్ నాయకులు సుగుణ రావు,కొత్త వెంకటేశ్వరరావు, సిరిపురపు సుదర్శన్,వెంకట అప్పారావు,రామారావు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మలుగు జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 గోవిందరావుపేట**ములుగు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దినోత్సవ సందర్భంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్కమంగళవారం గోవిందరావుపేట మండలం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎం ఆర్ ఆర్ 8 కోట్ల రూపాయ నిధులతో 163 జాతీయ రహదారి నుంచి రాఘవపట్నం రోడ్డు విస్తరణ , జంపన్న వాగు వంతెన నిర్మాణ అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్,డి పి ఓ వెంకయ్య,హౌసింగ్ పిడి,స్థానిక ప్రజాప్రతినిధులు,సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డాలస్ లో మహాత్మాగాంధీ స్మారక స్థలిని సందర్శించిన కోమటి జయరాం

డాలస్: ఉత్తర అమెరికాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన కోమటి జయరాం... తొలిసారిగా అర్వింగ్ (డాలస్) లోని జాతిపిత మహాత్మా గాంధీ స్మారక స్థలిని సందర్శించారు. ఈ సందర్భంగా పూజ్య బాపూజీకి పుష్పాంజలి ఘటించారు. మహాత్మా గాంధీ మెమోరియల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, గవర్నెన్స్ బోర్డు సభ్యులు అనంత్ మల్లవరపు... జయరాంకు స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త రామ్ గుళ్ళపల్లి, పలువురు ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ.. "పుష్కర కాలం పూర్తి చేసుకుంటున్న ఇక్కడి గాంధీజీ స్మారకస్థలి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు సందర్శించిన ఒక స్ఫూర్తి దాయకమైన యాత్రాస్థలంగా పేర్కొన్నారు. ప్రవాస భారతీయుల ఐక్యతకు ఈ మహాత్మా గాంధీ మెమోరియల్ ఒక నిలువెత్తు నిదర్శనమని, ఈ మహత్కార్యాన్ని సాకారం చెయ్యడంలో విశేష కృషి సల్పిన గాంధీ మెమోరియల్ చైర్మన్ డా. ప్రసాద్ తోటకూర, వారి కార్యవర్గ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దశాబ్దాల ప్రత్యేక రాష్ట్రం కల సాకారం అయ్యింది...

### ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు

### టీజిఐఐసి చైర్ పర్సన్,సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్ పర్సన్,డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ శ్రేణులు,నాయకులతో కలిసి ఆమె సంబరాల్లో పాల్గొన్నారు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో నిర్మలా జగ్గారెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి జెండాను ఎగురవేశారు,అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు,అనంతరం డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల





దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీనే సాకారం చేసిందని గుర్తుచేశారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జార్జ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ లు రమేష్, వంశీ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్కరు భావించాలి...

### మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం:జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా,తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు,సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పోక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**జహీరాబాద్, జూన్ 2 ప్రజా బలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో దేవుజ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దశరథ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యూనుస్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# అమరవీరులు త్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి/తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాతో పాటు జాతీయ జెండాను ఆవిష్కరించారు,తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు హకీం, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, విజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చక్రపాణి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మణికొండ, నెక్నంపుర్ లో తెలంగాణ అవతరణ దినోత్సవం



**రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి 2 జూన్ 2026**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనేది భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పోరాటం. వెనుక బడిన ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాలలో ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాలలో వివక్ష కారణంగా అందుకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు ఈ ఉద్యమం కోనసాగింది. 1969 లో తొలిదశ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో పోలీసు కాల్పుల్లో 369 మంది విద్యార్థులు, యువకులు ప్రాణాలు కోల్పోయారు. తదనంతరము 2001 నుండీ 2014 వరకు అమర వీరుల త్యాగాల ఫలితంగా, అవిశ్రామముగా జరిగిన మలిదశ ఉద్యమాల ఫలితంగా 2014 జూన్ 2 వ తేదీన తెలుగు ప్రజల చిరకాల కోరిక మేరకు భారతదేశ 29 వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. అట్టి శుభ పరిణామాల నేపథ్యంలో మొదట నెక్నంపూర్ వై.యస్.ఆర్ కాలనీలో, తదనంతరము మణికొండ పాత ఆంధ్రా బ్యాంకు కూడలిలో, ముచ్చటగా మూడోచోట పుప్పాలగూడ ఎల్.ఐ.సి కాలనీ కూడలిలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ, నెక్నంపుర్ స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మువ్వన్నెల రాష్ట్రీయ జండా ద్వజారోహన గావించి ముచ్చటైన పండుగ వాతావరణంగా జరుపుకొన్నారు.




### ప్రతి తరగతికి ఒక టీచర్ని నియమించాలి....

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి:టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉదయం 8 గంటలకు యుపిఎస్ రేగింతల, సదాశివపేట పాఠశాల నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నించడం అభినందనీయం, అదే సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందించి భవిష్యత్తు తెలంగాణ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉన్నదని, దానికోసం అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొక టీచర్ ను నియమించి, సౌకర్యాలు మెరుగుపరచాలని, పర్యవేక్షక అధికారులు ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరుతున్నదని తెలిపారు. అదే సందర్భంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలతో పోటీనీ నివారించి ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రచారం చేయాలని, మీడియా సోషల్ మీడియాలో ప్రభుత్వం తరపున సర్కారు బడుల బలోపేతం కోసం ప్రకటన ఇవ్వాలని తద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాల పట్ల, నాణ్యత పట్ల భరోసా కల్పించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్

# సంగారెడ్డిలో రాష్ట్ర ఆవిర్భావ పండగ...

**ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.**

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన: మంత్రి దామోదర రాజనర్సింహ.**

**అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం,స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ.**












**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 02(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు,ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు,అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు,పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు,అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ హయాంలోనే రాష్ట్ర ప్రగతి

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, జూన్ 2 ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే రాష్ట్రం ప్రగతిని సాధించిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల ఇన్స్పెక్షన్ బంగ్లా వద్ద బిఆర్ఎస్ జండాను స్థానిక నాయకులతో కలిసి ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్ర సాధనలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ప్రజలు చేసిన పోరాటం తో పాటు అమరుల త్యాగాలను గుర్తు చేశారు .కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు అన్ని రకాల అభివృద్ధి సాధించమన్నారు. నేడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల సమస్యలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్,పెంట రెడ్డి ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజి మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు , తంజీం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,షేక్ ఫరీద్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మొహియుద్దీన్,మాజి ఆలయ చైర్మన్ వెంకటేశం ,జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు స్రవంతి నామ రవికిరణ్ ,విజయ రాజు, స్వప్న ప్రవీణ్ కుమార్,సుజిత విశ్వేశ్వర్,ప్రేమలత శంకర్ రెడ్డి ,అబ్దుల్లా, దీపక్, జాహెద్,జాకీర్, మహిపాల్,పాండు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు ముర్తుజా,వెంకట్,జగదీష్,అక్తర్,గణేష్,చంద్రయ్య,అక్బర్,శివకుమార్,వేణు గోపాల్,హాశం, అలీం,మహమ్మద్ అలీ , ఇబ్రహీం ,నరసింహ రెడ్డి, వెంకట్ ,బిఆర్ఎస్వీ నాయకులు ఫయాజ్, లవణ్,రామ్, యోగేష్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు




## పట్లూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 2 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంపట్లూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ పథకాన్నీ ఎగురవేసి తెలంగాణ సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానచార్యులు వెథవ్రత్,, సీనియర్ ఉపాధ్యాయులు లాలయ్య , మాజి సర్పంచ్ ఇందిర అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వయించారు, అనంతరం 10 వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు త్వరలో సన్మానం కార్యక్రమం నిర్వాయిస్తామని మాజి సర్పంచ్ ఇందిర అశోక్ తెలియ పరిచారు.




## అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.

**తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు :: మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 02 2026 ములుగు** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు,





ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఇంచార్జీ ఆర్డీవో ప్రతాప్, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ గంగమ్మ జాతర... భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు.**

ఏర్పేడు తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజులకండ్రిగ గ్రామంలో శ్రీ గంగ జాతరను అత్యంత వైభవంగా జరుగుతున్నది. గ్రామ దేవత గంగమ్మ తల్లికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి,మొక్కులు చెల్లించుకుంటున్నారు. గ్రామస్థులు మణిరాజు,కడివెళ్ళ మల్లికార్జున్,రామకృష్ణమ రాజు, చెంగముని, శ్రీకాంత్,గుండ్రాజు మురళి రాజు మరియు గ్రామస్తులు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు ఈ జాతరలో అమ్మవారికి భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన సారె, పసుపు, కుంకుమలు సమర్పించారు. జాతరలో భాగంగా స్థానిక యువకులు, భక్తులు వివిధ రకాల విచిత్ర వేషధారణలు ధరించి అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నారు. ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**మహిళల సాధికారతే సమగ్ర అభివృద్ధికి పునాది.**

**మహిళా సంఘాలకు రూ.26 కోట్లకు పైగా రుణాల మంజూరు.**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 కలెక్టరేట్ ములుగు** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో మహిళా



స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ఊతమిచ్చేలా వివిధ పథకాల కింద రూ.26 కోట్లకు పైగా ఆర్థిక సహాయం, రుణాలు, ప్రోత్సాహకాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎం పి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా 210 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.20.50 కోట్ల రుణాలను, 2024-25 ఖరీఫ్,రబీ, సీజన్, 2025-26 ఖరీఫ్ సీజన్లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన 59 గ్రామ సంస్థలకు మార్కెటింగ్ కమిషన్ రూ.1.89 కోట్లను అందజేశారు. గ్రామీణ కుటుంబాల ఆదాయ వృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న రశీలశీబ్, మదర్ యూనిట్, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ జీవనోపాధి కార్యక్రమాల ద్వారా 2022 మంది మహిళా సభ్యులకు రూ.1.59 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అత్యవసర అవసరాల నిమిత్తం 105 స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి ద్వారా రూ.2.20 కోట్ల రుణాలను మంజూరు చేయగా, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 23 మహిళా సంఘాలకు మెప్మా బ్యాంక్ లింకేజీ కింద రూ.2.15 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు కార్యక్రమాలకే పరిమితం కాకుండా పారిశ్రామిక, వ్యవసాయ అనుబంధ, సేవా రంగాల్లోనూ ముందుకు వచ్చి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు -- పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 26 కలెక్టరేట్ ములుగు**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, మల్టీ పర్పస్ వర్కర్లకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.



జిల్లా వ్యాప్తంగా 1,400 క్వింటాళ్ల జీలుగ, 50 క్వింటాళ్ల జనుము, 50 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలను పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు.

అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక రక్షణ కిట్లను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కిట్లలో ఒంటి సబ్బులు, బట్టల సబ్బులు, నూనె, మాస్కులు, చేతి తొడుగులు, గమ్ బూట్లు, షాంపూలు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు.

## ఈదులపల్లిలో ఉపాధి కూలీ గుండెపోటుతో మృతి



**జహీరాబాద్, జూన్ 2 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని ఈదులపల్లి గ్రామానికి చెందిన గొల్ల శోభమ్మ (47) అనే మహిళా మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలింది. సహచర కార్మికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయమై మండల ఉపాధి హామీ అధికారి రాజ్కుమార్ను వివరణ కోరగా, శోభమ్మ మృతి చెందిన విషయం వాస్తవమేనని ప్రభుత్వం ద్వారా అందే సంబంధిత పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతున్నట్లు చెప్పారు.

# ములుగు జిల్లా పర్యాటక, ప్రకృతి,చారిత్రాత్మక సంపదకు సృజనాత్మక ప్రచారం.

**పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి.**

**ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ విజేతలకు నగదు బహుమతుల ప్రదానం.**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 కలెక్టరేట్ ములుగు**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ -- 2026" విజేతలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన వేడుకలలో నగదు బహుమతులను





అందజేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ విజేతలకు నగదు బహుమతుల చెక్కులను అందజేసి అభినందించారు.

ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలు, ఆదివాసీ సంస్కృతి, ప్రకృతి అందాలు, చారిత్రక వారసత్వాన్ని డిజిటల్ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలనే లక్ష్యంతో ఈ పోటీని నిర్వహించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర, లక్నవరం ఉయ్యాల వంతెన, బొగత జలపాతం, గిరిజన సంప్రదాయాలు తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా పలువురు కంటెంట్ క్రియేటర్లు తమ సృజనాత్మక రీల్స్‌ను సమర్పించారు.

పోటీలో మంగపేట మండలం చేరుపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన గాజుల శ్రావణ్ కుమార్ ప్రథమ స్థానంలో రూ.21,000/-, ఏటూరునాగారం మండలం రోహీర్ గ్రామానికి చెందిన పగిడి రాకేష్ ద్వితీయ స్థానంలో రూ.15,000/-, వరంగల్ జిల్లా మామునూర్‌కు చెందిన గొల్లపెల్లి కావ్య (స్వీటీ) తృతీయ స్థానంలో రూ.10,000/- విజేతలుగా నిలిచి నగదు బహుమతులను అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా పర్యాటక, సాంస్కృతిక, ప్రకృతి వైభవాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి పరిచయం చేయాలన్నారు. ప్రధాన మీడియా ఛానల్స్, దినపత్రికలు, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా వేదికగా తెలంగాణ పర్యాటక రంగానికి విశేష ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా ప్రకృతి అందాలు, చారిత్రక వారసత్వం, ఆధ్యాత్మిక క్షేత్రాలు, గిరిజన సంస్కృతి రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని అన్నారు. రామప్ప దేవాలయం, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర, లక్నవరం, బొగత జలపాతం, ఏటూరునాగారం అభయారణ్యం వంటి విశిష్ట పర్యాటక ప్రాంతాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేయడంలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను, సోషల్ మీడియా వేదికలను సృజనాత్మకంగా వినియోగిస్తూ జిల్లా పర్యాటక వైభవాన్ని కోట్లాది మందికి చేరవేసే సామర్థ్యం యువతలో ఉందని కొనియాడారు.

## సిరిపురం బాలుర వసతి గృహంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జెండా ఎగురవేసిన వార్డెన్ తుల్జారాం గౌడ్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 2(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం సిరిపురం బాలుర వసతి గృహంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం మరియు జిల్లా పరిషత్ పాఠశాల మరియు జిల్లా పరిషత్ సిరిపురంలో తెలంగాణఅవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఎస్సీ హాస్టల్ సంక్షేమ అధికారి తుల్జారామ్ గౌడ్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సిరిపురం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ స్థానిక సర్పంచ్ సంగీత కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ రత్నం, గ్రామ కార్యదర్శి మహేష్ గౌడ్ ,ఉపాధ్యాయులు హాస్టల్ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్దలు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

## ప్రకృతిని కాపాడండి ప్లాస్టిక్ ను నివారించండి



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 02**ఏటూర్ నాగారం మండల కేంద్రంలో99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మరియు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మంగళవారం

ఏటూరు నాగారం దక్షణ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం చెక్పోస్ట్ నుండి చిన్న బోయినపల్లి ప్రకృతి వనం వరకు నేషనల్ హైవే 163 రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం దక్షిణ రేంజ్ సిబ్బంది మరియు ఉత్తరం రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com